




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526


**తరణం శుభమస్తు**

**శుక్రవారం ఏప్రిల్ 05 ,2024**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - శిశిర ఋతువుఫాల్గుణ మాసం - బహళ పక్షంతిథి:ఏకాదశి ఉ9.55 వరకువారం:శుక్రవారం(భృగువాసరే) నక్షత్రం:ధనిష్ఠ మ3.04 వరకుయోగం:సాధ్యం ఉ6.58 వరకు తదుపరి శుభ తె3.58 వరకుకరణం:బాలువ ఉ9.55 వరకు తదుపరి కౌలువ రా8.45 వరకువర్జ్యం:రా9.48 - 11.18 దుర్ముహూర్తము:ఉ8.22 - 9.11మరల మ12.27 - 1.16అమృతకాలం:ఉ6.48వరకురాహుకాలం:ఉ10.30 - 12.00యమగండ/కేతుకాలం:మ3.00 - 4.30 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి


సంపుటి : 08 సంచిక : 185 వైఎస్ఆర్/కడప శుక్రవారం 05 ఏప్రిల్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 185 YSR/KADAPA Friday 05 April 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


# మ్యూచువల్ ఫండ్స్, షేర్లు, భూములు.. రాహుల్ గాంధీకి రూ.20కోట్ల ఆస్తులు



వయనాడ్: ఏప్రిల్ 04 (తరణం బ్యూరో) కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి వరుసగా రెండోసారి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బుధవారం నామినేషన్ వేసిన విషయం తెలిసిందేసోదరి ప్రియాంక గాంధీతో కలిసి ర్యాలీగా వెళ్లిన ఆయన రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అందులో తన నికర సంపద రూ.20కోట్లుగా వెల్లడించారు. రూ.9.24కోట్లు చరాస్తులు, రూ.11.14 కోట్ల స్థిరాస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు.చరాస్తుల్లో రూ.4.33కోట్లు బాండ్లు-షేర్ల రూపంలో, రూ.3.81కోట్లు మ్యూచువల్ ఫండ్స్‌లో ఉన్నాయని తెలిపారు. తన వద్ద రూ.26.25లక్షల బ్యాంకు డిపాజిట్లు, రూ. 61.52లక్షల విలువ చేసే నేషనల్ సేవింగ్స్ స్కీమ్, పోస్టల్ సేవింగ్స్, బీమా పాలసీలు, రూ.15.21లక్షల విలువైన గోల్డ్ బాండ్లు, రూ.4.20లక్షల విలువైన ఆభరణాలు, రూ.55వేల నగదు ఉన్నట్లు వెల్లడించారు. రూ.2022-23లో తన వార్షికాదాయం రూ.కోటిగా ప్రకటించారు.స్థిరాస్తుల్లో భాగంగా దిల్లీలోని మెహ్రౌలీలో వ్యవసాయ భూమి ఉన్నట్లు తెలిపారు. ఇందులో సోదరి ప్రియాంక గాంధీ వాద్రాకు కూడా వాటాలున్నాయి. ఇది తమకు వారసత్వంగా దక్కిన ఆస్తిగా పేర్కొన్నారు. ఇక గురుగ్రామ్‌లో రూ.9కోట్ల విలువ చేసే ఆఫీస్ ఉన్నట్లు తెలిపారు. రూ.49.7లక్షల రుణాలు కూడా ఉన్నాయని ప్రకటించారు. తనపై భాజపా నేతలు ఫిర్యాదు చేసిన పరువు నష్టం కేసులు, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్‌తో సంబంధం ఉన్న క్రిమినల్ కేసుల వంటి వివరాలను కూడా నామినేషన్‌లో వెల్లడించారు.వయనాడ్ నుంచి రాహుల్ గాంధీపై సీపీఐ తరఫున అన్నీ రాజా పోటీ చేస్తున్నారు. ఆమె కూడా బుధవారమే నామినేషన్ దాఖలు చేశారు. తనకు రూ.72లక్షల ఆస్తులు ఉన్నట్లు ప్రకటించారు. వారసత్వంగా వచ్చిన రూ.71లక్షల విలువైన ఆస్తి, రూ.10వేల నగదు, రూ.62వేల బ్యాంకు డిపాజిట్లు, రూ.25వేల విలువైన ఆభరణాలు ఉన్నాయని తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ అవకాశం లేదా వైరల్ మెసేజ్‌పై ఈసీ స్పష్టత




దిల్లీ: ఏప్రిల్ 04 (తరణం బ్యూరో)సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన ఓ సందేశంపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. అది నకిలీ సమాచారం అని ఎక్స్ వేదిగా స్పష్టత ఇచ్చింది.అలాగే పోలింగ్ రోజున ఓటర్ కార్డు మర్చిపోతే ఏ ఇతర కార్డులు తీసుకెళ్లొచ్చో కూడా చెప్పింది.ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయకుండా నిషేధం విధించినట్లు ఒక సందేశం వాట్సాప్‌లో చక్కర్లు కొడుతోంది. అది తప్పుదోవ పట్టించే, నకిలీ సందేశమంటూ తాజాగా ఎన్నికల సంఘం స్పందించింది. "ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన అధికారులు తమకు కేటాయించిన కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు" అని వెల్లడించింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈసీ ఈ పోస్టల్ బ్యాలెట్ ద్వారా సౌకర్యం కల్పించింది.పోలింగ్ బూత్‌కు ఓటర్ కార్డు తీసుకురాలేదా..?పోలింగ్ రోజు బూత్‌కు ఓటర్ కార్డు తీసుకెళ్లడం మర్చిపోయారా..? అయినా ఫర్వాలేదు అంటోంది ఈసీ. ఓటర్ లిస్టులో పేరు ఉంటే.. ఓటు వేసేందుకు ఇతర గుర్తింపు కార్డులు తీసుకోవచ్చంటూ వెల్లడించింది. అవి ఏంటంటే..?పాస్‌పోర్ట్‌డ్రైవింగ్ లైసెన్సుకేంద్ర, రాష్ట్ర, పబ్లిక్ సెక్టార్, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల ఫొటో గుర్తింపు కార్డుఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికార గుర్తింపు పత్రం.బ్యాంకులు, పోస్టాఫీసు జారీ చేసిన పాసుపుస్తకం (ఫొటోతో ఉన్నవి)పాన్‌కార్డుజనగణన ఆధారంగా జారీ చేసిన స్మార్ట్‌కార్డుఎంఎన్ఆర్‌జీఏ జారీ చేసిన జాబ్‌కార్డుకేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్‌కార్డుయూనిక్ డిజెబిలిటీ ఐడ) కార్డుఫొటోతో జత చేసిన పింఛను పత్రాలుఆధార్ కార్డు

# కేజ్రీవాల్ అంశంలో మాకు పక్షపాతం లేదు:

## వివరణ ఇచ్చిన అమెరికా



ఇంటర్నెట్‌డెస్క్: ఏప్రిల్ 04 (తరణం బ్యూరో)దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు అనుకూల వైఖరి తీసుకొందన్న విమర్శలకు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ వివరణ ఇచ్చారు.తాము ఎవరికీ అనుకూలం కాదని.. ప్రతి ఒక్కరిని చట్టప్రకారం సమానంగా చూడాలని, మానవ హక్కుల విషయంలోనే మాట్లాడతామని పేర్కొన్నారు. మాథ్యూ మిల్లర్ దిల్లీ సీఎం కేజ్రీవాల్ విషయంలో మాట్లాడతారు గానీ, పాక్‌లో ప్రతిపక్ష నేతల అరెస్టులపై మాత్రం మౌనంగా ఉంటారనే విమర్శలొచ్చాయి. ఈ విషయాన్ని ఓ జర్నలిస్టు బుధవారం నేరుగా ఆయన వద్దే ప్రస్తావించారు. దీనికి స్పందిస్తూ "నేను దానిని అంగీకరించను. పాకిస్థాన్‌లో ప్రతి ఒక్కరిని చట్ట ప్రకారమే చూడాలని, వారి మానవహక్కులను గౌరవించాలని పలు మార్లు చెప్పాము. అదే వైఖరిని ప్రపంచంలోని అన్ని దేశాల విషయంలో అనుసరిస్తాం" అని వివరణ ఇచ్చారు. మార్చి 21వ తేదీన కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. ఆ పరిణామాలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించింది. భారత్‌లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ఆశిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కూడా ఈ అంశంపై మాట్లాడుతూ "ఇది పాత చెడు అలవాటు. దేశాల మధ్య మర్యాద అనేది

ఉండాలి. మనవి సార్వభౌమత్వం ఉన్న దేశాలు. మనం ఒకరి అంతర్గత విషయాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదు. ఒక దేశ రాజకీయాలపై మరొకరు వ్యాఖ్యలు చేయకూడదు. అందుకే వీటిపై మా అభ్యంతరాలను ఆయా దేశాల దౌత్యవేత్తలకు బలంగా చెప్పాం" అని హితవు పలికారు.పన్నూ హత్యకు కుట్ర కేసులో ఫలితాల కోసం చూస్తున్నాం.. ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో భారత్ అంతర్గత దర్యాప్తు నివేదికపై మిల్లర్ స్పందించారు. ఆ వివరాలను తాను వెల్లడించలేనన్నారు. ఇక భారత్ వైపు నుంచి జరిగిన దర్యాప్తు ఫలితం కోసం వేచి చూస్తున్నామన్నారు. "మీడియా రిపోర్టులపై నేను స్పందించను. భారత్‌ను పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని కోరాం. దాని ఫలితాల కోసం చూస్తున్నాం. ఇంతకు మించి మీకు చెప్పేందుకు ఏమీ లేదు' అని పేర్కొన్నారు.

# కీలక రాష్ట్రాల్లో ట్రంప్‌నకు ఆధిక్యం.. ఒపీనియన్ పోల్‌లో బైడెన్ వెనకంజ



వాషింగ్టన్: ఏప్రిల్ 04 (తరణం బ్యూరో)అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఓ కీలక ఒపీనియన్ పోల్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. కీలక రాష్ట్రాల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్ కంటే రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకే మద్దతు ఎక్కువగా ఉన్నట్లు తేలిందిఏడు రాష్ట్రాల్లో సర్వే చేయగా ఆరు రాష్ట్రాల్లో ట్రంప్‌నకు ఆధిక్యం లభించనున్నట్లు తెలిసింది.బైడెన్ వ పనితీరుపై కొన్ని అంశాల్లో అసంతృప్తిగా ఉన్నట్లు ఓటర్లు తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి కల్పన వంటి సమస్యల పరిష్కారంలో ఆయన సామర్థ్యంపై సందేహం వ్యక్తం చేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన ఒపీనియన్ పోల్ తేల్చింది. ఆరు రాష్ట్రాల్లో ట్రంప్‌నకు ఆరు నుంచి ఎనిమిది పర్సంటేజీ పాయింట్ల ఆధిక్యం లభించినట్లు తెలిపింది. పెన్సిల్వేనియా, మిషిగన్, అరిజోనా, జార్జియా, నెవడా, ఉత్తర కరోలినా, విస్కాన్సిన్ రాష్ట్రాల్లో సర్వే నిర్వహించారు. ఎన్నికల ఫలితాలను ఈ రాష్ట్రాలే అత్యధికంగా ప్రభావితం చేస్తాయనే అంచనాలు ఉన్నాయి. ఒక్క విస్కాన్సిన్‌లో మాత్రమే ట్రంప్ కంటే బైడెన్ మూడు పాయింట్లతో ముందంజలో ఉన్నారు.సర్వే జరిపిన అన్ని రాష్ట్రాల్లో బైడెన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినవారి కంటే అసంతృప్తిగా ఉన్నవారే అధికంగా ఉండడం గమనార్హం. అదే ట్రంప్ విషయంలో మాత్రం ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పనితీరు బాగుందని ఆరు రాష్ట్రాల్లోని ఓటర్లు అభిప్రాయపడ్డారు. ఒక్క అరిజోనాలో మాత్రమే ఆయనకు నెగెటివ్ మార్కులు వచ్చాయి.

# ఏపీ అభివృద్ధికే తెదేపా, జనసేనలతో కూటమిగా ఏర్పడ్డాం

## కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకుర్



దిల్లీ: 'ఏప్రిల్ 04 (తరణం బ్యూరో)ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమే భాజపా, తెదేపా, జనసేనలు కూటమిగా ఏర్పడ్డాయి. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీయే కూటమికి ఓటేయాలని పిలుపునిస్తున్నా' అని కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకుర్ పేర్కొన్నారు.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన బుధవారం దిల్లీలోని తన నివాసంలో ప్రాంతీయ పత్రికల మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 'ప్రత్యేక హోదాకు సమానమైన మొత్తం సాయం చేస్తామని ఇదివరకే చెప్పాం. ఆంధ్రప్రదేశ్‌ను ఏ విషయంలోనూ నిర్లక్ష్యం చేయలేదు. దేశంలో మూడు రాష్ట్రాలకు బల్క్‌డ్రగ్ పార్కులు కేటాయిస్తే అందులో ఒకటి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చాం. నాలుగింటిలో ఒక మెడికల్ డివైజ్ పార్క్‌నూ ఇచ్చాం. విభజన చట్టంలో పేర్కొన్న విద్యాసంస్థలన్నీ మంజూరు చేసి నిర్మించాం. పోలవరం ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం అడిగిన డబ్బులన్నీ ఇచ్చాం. వై.ఎస్.షర్మిల కాంగ్రెస్‌లో చేరడం ఆమె వ్యక్తిగత నిర్ణయం. భాజపాలోకి చేరాలని ఎవరిపైనా ఒత్తిడి తేవడం లేదు" అని అనురాగ్ ఠాకుర్ పేర్కొన్నారు.ఏపీ ప్రజలు ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారు..'మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ సమయం నుంచి ప్రస్తుత ప్రధాని మోదీ వరకు చంద్రబాబునాయుడుతో కలిసి పనిచేసిన అనుభవం ఉంది. కూటమి రెండుసార్లు కేంద్రంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో భాజపాతో పొత్తు లేకపోతే కూటమి అసంపూర్తిగా ఉంటుందని, కలిసి పోటీ చేస్తే మరింత శక్తిమంతంగా తయారవుతుందని చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ భావించి ఉండొచ్చు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో నిర్మాణాత్మకమైన మౌలిక వసతులు కల్పించలేదు. పరిశ్రమలూ తీసుకురాలేదు. గుజరాత్ తర్వాత సుదీర్ఘ తీరప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతాలు సృష్టించేందుకు ఉన్న అవకాశాలను వైకాపా ప్రభుత్వం ఉపయోగించుకోలేకపోయింది. రూ.వేల కోట్ల అప్పులు చేసి ఏపీని పూర్తిగా అప్పుల ఊబిలోకి తోసింది. అప్పులకు కేంద్రాన్ని బాధ్యుల్ని చేయలేరు. కొవిడ్ సమయంలో అన్ని రాష్ట్రాలకూ అప్పుల పరిధిని 3% నుంచి 3.5%కి పెంచాం. వివిధ షరతులకు లోబడి అదనపు రుణాలు తీసుకోవడానికీ అన్ని రాష్ట్రాలకూ కేంద్రం అవకాశం ఇచ్చింది. సంస్కరణల ఆధారంగా ప్రోత్సాహకాలు అందించింది. అంతే తప్ప ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక వెసులుబాట్లు కల్పించలేదు' అని తెలిపారు.

05.04_Thur-Tharanam 1-8.qxd 4/4/2024 8:31 PM Page 2



# మైదుకూరు రూరల్ సాయుధ బలగాలతో పోలీసుల కవాతు



కడప ఏప్రిల్ 4 (తరణం క్రైమ్ రిపోర్ట్)జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మైదుకూరు రూరల్ దువ్వూరు పరిధిలో క్రిటికల్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కాన గూడూరు, కృష్ణంపల్లి, నారాయణ పల్లి, ఇడమడక, బుక్కాయపల్లి, ఎర్రబల్లి, నేలటూరు గ్రామాలలో మైదుకూరు డి.ఎస్.పి టి.వెంకటేశులు, రూరల్ సి.ఐ శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో దువ్వూరు ఎస్.ఐ ఎస్. శ్రీనివాసులు, పోలీస్ సి.ఆర్.పి. ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రశాంతవాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు.

# శ్రీ మూలస్థానేశ్వర స్వామి సన్నిధిలో బత్యాల

## చంద్రబాబు మనసు మారేలా గ్రామస్తులు ప్రత్యేక పూజలు





రాజంపేట/ నందలూరు ఏప్రిల్. 4 (తరణం ప్రతినిధి)) రాజంపేట నియోజకవర్గం నందలూరు మండలం పొత్తపి గ్రామం రాజంపేట నియోజకవర్గానికి ఈశాన్యం అయినందున ఆ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు.కార్యక్రమానికి విచ్చేసిన బత్యాల చంగల్ రాయుడు ని పోత్తపి గ్రామస్తులు కర్పూర హారతులతో నీరాజనం సమర్పిస్తూ, మేళతాళాలతో, పూలు చల్లుతూ, బాణసంచా పేలుస్తూ పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో స్వామివారి దర్శనం అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు మనసు మార్చి నాకు టికెట్ ప్రకటించేలా స్వామివారికి ప్రార్థనలు చేయమని గ్రామ ప్రజలను కోరారు.రాయచోటి వాసైన సుగవాసి సుబ్రహ్మణ్యం కు అక్కడ అసెంబ్లీ సీటు ఇచ్చి ఐదేళ్లు పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలకు అండగా నిలబడిన బత్యాల చంగల్ రాయుడైన నాకు రాజంపేట అసెంబ్లీ సీటును ప్రకటిస్తే 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకొస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పదాధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## : సీఎం రమేష్ తనయుడు రుత్విక్



(అనకాపల్లి.ఏప్రియల్04, తరణం ప్రతినిధి)ఈ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను సీఎం రమేష్ కొణతాల రామకృష్ణ లను గెలిపించినట్లయితే స్థానిక సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ తనయుడు రిత్విక్ ఓటర్లకు హామీ ఇచ్చారు.పాత 27,వ వార్డు జగన్నాథ్ థియేటర్ వద్ద నుండి శ్రీ నూకంబిక నగర్ చదరం వారి వీధి కాండ్రేగుల తౌడు బాబు కాలనీ దిబ్బసూరి వీధి రోడ్డులలో ఇంటింట ప్రచార కార్యక్రమం చేస్తుండగా స్థానిక మహిళల నుండి విశేషమైన స్పందన రావడం చూసామని కాండ్రేగుల తౌడు బాబు కాలనీలో ప్రవేశించన తర్వాత కాండ్రేగుల అరుణ ను ఓటు వేయమని అభ్యర్థించిన తర్వాత సీఎం రిత్విక్ ను మా సొంత స్థలము కేటాయిస్తాం వాటర్ ట్యాంకును కట్టించి ఇవ్వగలరా అని ప్రశ్నించిన వెంటనే రిత్విక్ సమాధానం ఇస్తూ మా సొంత నిధులతో వాటర్ ట్యాంక్ ను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. అక్కడ గుమ్మ గూడిన మహిళలందరూ చేత తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి అసెంబ్లీ అభ్యర్థి గుర్తు గ్లాసు, పార్లమెంటు అభ్యర్థి గుర్తు కమల%శీ% అని ఓటర్ల చేత నినాదాలు చేయించారు.వర్తక ప్రముఖులు బొడ్డేడ రాము పెంటకోట మహేశ్వరరావు పెంటకోట శ్రీను మల్ల సురేష్ బుద్ధ రమణజీ మల్ల సురేంద్ర కాండ్రేగుల సత్యనారాయణ పీలా సత్యనారాయణ కొణతాల కారు బాబు శరగడం కృష్ణ బిశెట్టి టాటా కాండ్రేగుల సూరిబాబు కైసర్ల లోకేష్ బిజెపి రాష్ట్ర నాయకులు కొణతాల అప్పలరాజు జనసేన నాయకులు జక్కుల వెంకట గోపి కాశీ వంశీ తెలుగు మహిళలు కొట్నీ ఉమా కాయల ప్రసన్నలక్ష్మి బిసెట్టి హేమ కోరాకుల భారతి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నిజాన్ని గెలిపించండి

## నారా భువనేశ్వరి పిలుపు చెంద్రాయుడు కుటుంబానికి పరామర్శ



కడప ఏప్రిల్ 04 (తరణం విలేకరి)కడప 44 డివిజన్లో టిడిపి కార్యకర్త వరద చంద్రాయుడు కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్నప్పుడు వరద చంద్ర రాయుడు (55) గుండెపోటుతో మరణించాడు. టిడిపి వీరాభిమానిగా పొందిన చంద్రాయుడు అనేకటిడిపి కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ కార్యక్రమాలకు విశేషంగా కృషి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమం వికాస్ హరికృష్ణ ఆధ్వర్యంలో ఇక్కడికి రావడం జరిగిందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ మండుటెండను సైతం లెక్క చేయని మీ అభిమానానికి నా నమస్కారాలని తెలిపారు. చంద్రబాబు రాష్ట్రం కోసం రాత్రింబవళ్లు ఎలా కష్టపడ్డారు మీకు బాగా తెలుసన్నారు. మరో 5 ఏళ్ళు చంద్రబాబు సీఎంగా ఉండుంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెంది ఉండేదన్నారు.

# పింఛను తీసుకోవడానికి వెళుతూ రోడ్డు పై సొమ్మసిల్లి పడిపోయి రాజమ్మ మృతి.

## రాజమ్మ మృతి ప్రభుత్వ హత్యేనని విమర్శ. టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె. వెంకటేష్.



మదనపల్లి ఏప్రిల్ 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం రాచవేటివారి పల్లి గ్రామంలో సామాజిక భద్రత పింఛను తీసుకోవడానికి వెళుతూ రోడ్డుమీద సొమ్ముసిల్లి పడి పోయి రాజమ్మ అనే మహిళ చనిపోవడం దురదృష్ట కరమైన విషయమని, ఇది ప్రభుత్వ హత్యగా భావిస్తున్నామని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది అర్జె. వెంకటేష్ ఆరోపించారు. గురువారం రాజమ్మ మృతి తో ఆమె భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అర్జె వెంకటేష్ మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా సామజిక పింఛన్లను ఎన్నికల కమిషన్ ఇవ్వ వద్దని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రభు త్వానికి సూచించిన పెడచెవిన పెట్టి కేవలం రాజకీయ లబ్ధి కోసమే చంద్రబాబు నాయుడు పింఛన్లు ఇవ్వనియకుండా చేశారని నెపం మోపుతూ సచివాలయాల వద్ద ఇవ్వాలని నిర్ణయించడం అవివేకమైన చర్య అన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వం పేదలను ఇబ్బందులు పెడుతుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పంచాయతీ సెక్రటరీ ఒక్కడే గ్రామంలోని ప్రతి ఒక్కరికి పింఛన్లు ఇంటి వద్దకే చేర్చేవారని, వాలంటీర్ల వ్యవస్థ తెచ్చిన తర్వాతే పింఛన్లను ఇంటింటికి పంపిణీ చేస్తున్నారని గుర్తు చేశారు. కాగా బ్యాంకులకు సెలవు ఉన్నందు వలన మూడవ తేదీ నుంచి పింఛన్లు ఇస్తామని ప్రకటించి, ఆలోగా వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పింఛన్లు ఇవ్వకుండా ఎన్నికల కమిషనర్ ఆదేశాలు ఇవ్వడాన్ని ప్రభుత్వం రాజకీయంగా వాడుకోవాలని చూసిందని విమర్శించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ముగ్గురు చనిపోయారని, మండు వేసవిలో ప్రజలను ఇబ్బంది పెట్టడానికి, ప్రతి పక్షాల పైన నెపం నెట్టడానికి ప్రభుత్వం చేసిన కుట్ర అని విమర్శించారు. పింఛన్లకు చెల్లించాల్సిన డబ్బులను కాంట్రాక్టులకు దోచిపెట్టడం తో ప్రభుత్వ ఖజానా ఖాళీ కావడం, రోజువారి ఆదాయాన్ని పించన్ దారులకు పంచూతుండటం వల్లఆలస్యం అవుతున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు బొంత మల్లికార్జున, మనోహర్ రెడ్డి, రాజన్న, శివకృష్ణ లు పాల్గొన్నారు.

# బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు బ్యాక్ బోన్స్



లక్కిరెడ్డిపల్లి: ఏప్రిల్ 4 తరణం విలేఖరి లక్కిరెడ్డిపల్లి మండలంలో ఏర్పాటుచేసిన జయహో బీసీ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 1982లో ఏపీలో ఎక్కడ ఏ కులం ఉందో తెలియదు, ఎక్కడ బీసీలు ఉంటున్నారో తెలియదు... అటువంటి వారిని ఒక వేదికి పైకి తెచ్చి సర్పంచులుగా, ఎంపీటీసీలుగా చేయడమే కాకుండా పార్లమెంటుకు,ఇటు అసెంబ్లీకి పంపించిన ఘనత టీడీపీది. బడుగు బలహీన వర్గాల వారికి కూడా అవకాశాలు కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ ముందుకు నడిపిస్తోంది.బీసీల కోసం చంద్రబాబునాయుడు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. 2014 నుంచి 2019 వరకు విద్య పరంగా,ఉపాధి పరంగా కోట్ల రూపాయలతో అనేక పథకాలు తీసుకువచ్చారు అన్నారు.కానీ,ఒక్క అవకాశం అంటూ 2019లో ఈ దుర్మార్గుడు జగన్ అధికారంలోకి వచ్చాక అత్యధికంగా నష్టపోయింది బీసీలే.ఇవాళ బీసీలకు దేంట్లోనైనా న్యాయం జరుగుతోందా అనేది మనమందరంపరిశీలించుకోవాలి. రాబోయే ఎన్నికల్లో తన గెలిసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఒక్క కార్యకర్తలను తమ కుటుంబ సభ్యులుగా చూడడమే కాకుండా బీసీలకు సర్పంచులుగా ఎంపీటీసీలుగా గెలిపించుకునే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో రామాపురం మండలం బీసీ నాయకులు రాచపల్లి బీసీ నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాకి ఘణంగా స్వాగతం పలికిన రేగడి ప్రసాద్ కుమార్.



మదనపల్లె ఏప్రిల్ 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెడుతున్నాడు. ఇప్పటికే నియోజకవర్గంలోని పలువురు నాయకులు మరియు ప్రముఖులను కలిసి వారి మద్దతు కూడగట్టుకున్నాడు. ఇందులో భాగంగా గురువారం బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగడి ప్రసాద్ కుమార్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి షాజహాన్ బాషా వెళ్లారు. ముందుగా రేగడి ప్రసాద్ కుమార్, టిడిపి సీనియర్ నాయకురాలు, మాజీ మహిళ అధ్యక్షురాలు ఆర్.కాంతమ్మ వారి కుటుంబ సభ్యులు, బలిజ సంఘం సభ్యులు పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ షాజహాన్ బాషా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయగల సమర్థత కలిగిన నాయకుడు అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఆయన మదనపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి కష్టాలను తీర్చిన వ్యక్తిగా గుర్తింపు పొందాడన్నారు. మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధి పరంగా ముందుకు సాగాలంటే షాజహాన్ బాషాని గెలిపించు కోవాలన్నారు. బలిజలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఆయన గెలుపుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం షాజహాన్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజల కష్టాలు తెలుసునని, ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత అందరి కష్టాలు తీరుస్తానని హామీ ఇచ్చారు. మన జీవితాలు బాగుపడాలంటే ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించు కోవాలని, చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్డెప్ప,సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మునిగోపాల కృష్ణ , విశ్రాంత జ్యూడిషియల్ అధికారిణి ధనలక్ష్మి, సుంకర రామచంద్ర, పసుపులేటి వరప్రసాద్,ఆంజనేయులు,స్వరూపా,శ్యామల,గుల్నాజ్,రవళి,వేమ నారాయణ, జయరామ్, నాగరాణి, వాణి, ఉమారాణి, చంద్రశేఖర్, మల్లికార్జున, జి.శ్రీధర్ బాబు,ఎం.దివ్య ప్రసాద్ రాయల్,బి.లక్ష్మి, లలిత రజని, నారాయణ, ఓబులేసు, కొండయ్య, అశోక, సుజాత లు పాల్గొన్నారు.

# 6వ ప్రపంచ క్రాస్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత దేశానికి బంగారు పతకాన్ని అందించిన మణిగే భాస్కర్ నాయుడు.

మదనపల్లి ఏప్రిల్ 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :6వ ప్రపంచ క్రాస్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో భారత దేశానికి ప్రాతినిత్యం వహించి బంగారు పతకాన్ని మణిగే భాస్కర్ నాయుడు అందించారు. ఆల్ ఇండియా క్రాస్మింటన్ ఆర్గనైజేషన్ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడా లోని ఇండస్ వ్యాలీ స్కూల్ నందు మార్చి 31 నుండి ఏప్రిల్ 2, 2024 వరకు పోటీలు జరిగాయి. ఐసిఓ 500 పాయింట్ల ప్రపంచ సిరీస్ క్రాస్మింటన్ ఛాంపియన్ షిప్ కోసం భారతదేశం, స్లోవేనియా, మారిషస్ దేశాలు ప్రాతినిధ్యం వహించాయి. ఇందులో భాగంగా ఆంధ్ర ప్రదేశ్ మాస్టర్ నుండి వై. హనీష్ మరియు మణిగే భాస్కర్ నాయుడు భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. 50 ఏళ్ళ వయస్సు పై బడిన విభాగం లో మణిగె భాస్కర్ నాయుడు పోటీ పడి భారతదేశానికి బంగారు పతకాన్ని అందించారు. మదనపల్లి నుండి వెళ్లి దేశానికి బంగారు పథకాన్ని సాధించి ప్రపంచ పటం లో మదనపల్లి పేరు ను ఇనుమడింప చేసిన జాతీయ క్రీడాకారుడు గా ప్రశంసలు తో పాటు అభినందనలు అందు కొంటున్నారు. క్రాస్మింటన్ లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు, యువత కు ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర మరియు జాతీయ స్థాయి లో ఉత్తమ క్రీడాకారులు గా తీర్చి దిద్దడం కోసం మనిగే భాస్కర్ నాయుడు మదనపల్లి నందు అకాడమీ ని ఏర్పాటు చేశారు. ఈ అకాడమీ ద్వారా ఇప్పటికే రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో జరుగు తున్న పోటీలలో తమ వద్ద శిక్షణ పొందిన క్రీడాకారులను పాల్గొనే లా ప్రోత్సహించడం తో వారు మెడల్స్ ను, అనేక ప్రశంసా పత్రాలను సాధించే విదంగా తీర్చి దిద్దారు. ఇందుకు ఇటీవల ముగిసిన జాతీయ స్థాయి పోటీలలో చిన్నారులు మెడల్స్ సాధించడమే నిదర్శనం. అలాగే తనకు 50 పదుల వయసు దాటిన కూడ పోటీలకు తానేమి వెనక్కి తగ్గనని ఉత్తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడాకారులకు, విద్యార్థి యువత కు ఆదర్శం గా నిలిచాడు. గ్రామీణ ప్రాంతం నుండి మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి గా మణిగే భాస్కర్ నాయుడు గత మూడు దశాబ్దాలకు పైగా క్రీడాకారుడి గా రాణిస్తూ మరి కొంతమంది క్రీడాకారులను తయారు చేస్తు సమాజానికి అందిస్తున్నారు. ఈ సందర్భంగా





ఆయన మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు చదువుతో పాటు పని ఒత్తిడి కి లోనవుతున్నారని ఈ నేపథ్యంలో వారి మనో వికాసానికి, ఆరోగ్యానికి క్రీడలు దోహదం చేస్తామన్నారు. కావున చిన్ని వయస్సు నుండి క్రీడాకారులు గా రాణిస్తే ఆరోగ్యం గా ఆత్మ విశ్వాసం తో సమస్యలను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతారని సూచించారు. కావున పిల్లలను క్రీడారంగంలో ప్రోత్స హించాలని తల్లిదండ్రులను కోరారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది

### ఓటు మంచి సమాజాన్ని సృష్టిస్తుంది
### ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
### పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు
### ప్రతి ఒక్కరు సహకరించాలి
### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్




అన్నమయ్య ఏప్రిల్ 4( తరణంబ్యూరో)ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు.గురువారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వరకు 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులచే ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ....డెమోక్రసీని కాపాడుకోవాలంటే ఒకే ఒక్క ఆయుధం ఓటు అన్నారు. ఒక ఓటు మంచి సమాజాన్ని సృష్టిస్తుందని ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకొనే శక్తి ఓటు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని ఓటు వేయాల్సిన బాధ్యత




ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.నేడు అందర్నీ ఉత్సాహపరిచే విధంగా విద్యార్థులు ఓటరు చైతన్య ర్యాలీ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సాధారణ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు పెద్ద ఎత్తున సిబ్బందిని వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మే 13వ తేదీ జరిగే పోలింగ్ నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఓటర్ హెల్ప్ లైన్ నెంబర్లు, సి విజిల్ యాప్ అందుబాటులోకి తీసుకోవడం జరిగిందని ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేసుకుని ఎటువంటి ఫిర్యాదులు ఉన్న వెంటనే తెలియజేయవచ్చునన్నారు.ఈ ఎన్నికల ఓటింగ్ శాతం హై రేంజ్ లో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనాలన్నారు..అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ...జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఎక్కడైనా సమస్యలు తలెత్తుతే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు.ఎవరైనా రెచ్చగొట్టేవిధంగా వాక్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం వంటివి చేయరాదన్నారు. అన్నమయ్య జిల్లాలోని పోలీస్ రెవెన్యూ ఇతర శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తాసిల్దారులు, ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ తాతలు ఉసురు పోసుకున్న జగన్ రెడ్డి

### : కొణతాల వెంకటరావు

(అనకాపల్లి.ఏప్రియల్04, తరణం ప్రతినిధి)జగన్ రెడ్డి శవ రాజకీయాలు చేయడానికి ఈ ఎన్నికల్లో సిద్ధమయ్యారని దానికి ఉదాహరణగా ఏప్రిల్ ఒకటవ తేదీని ఇవ్వాల్సిన పెన్షన్ దారులకు ఇవ్వవలసిన సొమ్మును ఏర్పాటు చేయకుండా వారికి ఇవ్వవలసిన డబ్బులు కాంట్రాక్టర్లకు చెల్లించి సాక్షి పేపర్లో పెన్షన్ దారులకు ఏప్రిల్ మూడో తేదీన ఇస్తామని ప్రకటన చేసి చంద్రబాబు నాయుడు అడ్డుకుంటున్నారని తన నైజాన్ని బయట పెట్టుకుంటున్నారని, ఒకటో తేదీన పెన్షన్ అందక చనిపోయిన వారు ప్రభుత్వ హత్యలుగా భావించవలసి ఉంటుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. వాలంటీర్లు తమ పార్టీ కార్యకర్తలగా జగన్ రెడ్డి,విజయ్ సాయి రెడ్డి అనేక సందర్భాల్లో చెప్పారని, వారు పనితీరులో మార్పులు రాకపోవడం వల్ల ఎన్నికల కమిషన్ ఎన్నికల్లో పనిచేయడానికి దూరం పెట్టారని, దాన్ని రాజకీయంగా వాడుకోవడానికి వారిచేత రాజీనామాలు చేయించి ఎన్నికల్లో పని చేసినట్లయితే మరలా మన ప్రభుత్వం వస్తుందని మిమ్మల్ని మరల ఉద్యోగాలకు తీసుకుంటామని హామీ ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా వారిచేత రాజీనామాలు చేస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. ఒకపక్క ఎన్నికల కమిషన్ ఉద్యోగులను పింఛన్లు పంపిణీ చేయాలని, పూర్తిస్థాయి ఉద్యోగులు కానీ వాలంటీర్లను కాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసినప్పటికీ వైసిపి ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ, సెర్ఫ్ ముఖ్య కార్యదర్శి రఘురామిరెడ్డి వ్యతిరేకించారని మార్చి 31వ తేదీన పెన్షన్ దార్లకు చెల్లించవలసిన సొమ్మును ఏర్పాటు చేయకుండా కాలయాపన చేసి ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నారని ప్రభుత్వ అధికారులు ప్రకటన చేయడం వైసీపీకి జగన్ రెడ్డికి అనుకూలంగా పని చేస్తున్నారని వీరిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని వెంకటరావు డిమాండ్ చేశారు. పింఛన్ల విషయంలో జగన్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయాలు చేస్తుందని,జగన్ రెడ్డి జీవితమంతా అబద్ధ ప్రచారాలు,అసత్యాలు మాట్లాడుతూ బూటకపు రాజకీయాలు చేస్తూ, డెడ్ బాడీ పాలిటిక్స్ 2019లో వివేకానంద రెడ్డిను జగన్ రెడ్డి సొంత మనుషులు హత్య చేసి చంద్రబాబు నాయుడు హత్య చేయించినట్లు నారాసుర రక్త




చరిత్ర అని సాక్షి పేపర్లో విస్తృతంగా ప్రచారం చేశారని, విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తి డ్రామా ఆడి దళిత సామాజిక వర్గానికి చెందిన శ్రీను జగన్ రెడ్డిని అభిమానించే వ్యక్తిని ఐదు సంవత్సరాలు జైల్లో ఉంచడని ఇప్పటికి సాక్ష్యం చెప్పకుండా జగన్ రెడ్డి నాటకాలు ఆడుతున్నారని, అనంత బాబు జగన్ రెడ్డి బినామీ దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య చేసి వారింటికి డోర్ డెలివరీ చేసిన వ్యక్తులను జగన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో తిప్పుకుంటున్నారని, వృద్ధులను చంపి టిడిపిని దోషిగా నిలబెడు తున్నారని,ప్రతిపక్షాలను దూషించేందుకే వైసీపీ ప్రభుత్వం పింఛన్లను ఆపివేసి రాజకీయాలు చేస్తున్నారని, ఏపీలో రోజుకు ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వంలో చలనం లేదని పేదలకు అన్యాయం చేస్తూ జగన్ రెడ్డి పెత్తందారులతో పోరాటం చేస్తున్నామని అసత్యాలు మాట్లాడుతూ ప్రతిపక్షాలను ఎదుర్కొనే దమ్ము లేక ఒంటరిగా పోరాటం చేస్తున్నామని నాంగనాచి మాటలు మాట్లాడి ప్రజల సానుభూతి కోసం వగల ఏడుపులు జగన్ రెడ్డి ఏడుస్తున్నాడని వెంకటరావు ఎద్దేవా చేశారు. ఇప్పటికే జగన్ రెడ్డి పై ప్రజా వ్యతిరేక తీవ్ర స్థాయిలో ఉందని రానున్న ఎన్నికల్లో ఓటమి ఖాయమని వైసిపి కనుమరుగవడం తథ్యమని వెంకటరావు జ్యోతిష్యం చెప్పారు.

# రాజంపేట అభివృద్ధే నా నా లక్ష్యం

### పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన సుగవాసి
### చంద్రబాబు ఆదేశాల మేరకే టిడిపి అభ్యర్థిగా బరిలోకి
### రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి
### సుగువాసి బాల సుబ్రహ్మణ్యం





రాజంపేట.ఏప్రిల్. 4 (తరణం ప్రతినిధి)రాజంపేట అభివృద్ధే నా లక్ష్యం అని రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారంఅన్నమయ్య జిల్లా రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసిబాల సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొదటి సారి రాజంపేట కు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఏబీ చంద్రారెడ్డి కళ్యాణ మండపాన్ని పార్టీ కార్యాలయంగా తీసుకొని రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సుగావాసి బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా నన్ను ప్రకటించడం జరిగిందనీ, నేను రాజంపేట అసెంబ్లీ స్థానం కోసం ఏరోజు చంద్రబాబు నాయుడుని అడగ లేవన్నారు. అధిష్ఠానం నిర్ణయంతోనే రాజంపేట అభ్యర్థిగా బరిలోకి దిగడం జరిగిందన్నారు. రాజంపేట అభివృద్ధికి పార్టీలోని అందరినీ కలుపుకొని వెళ్తానని అన్నారు. రాజంపేటలో టిడిపి విజయ దంక మోగించడం ఖాయం అని అయన అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛ ప్రాజెక్టు మరమ్మతులు చేపిస్తానని,అన్నమయ్య ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఆయా ప్రాజెక్ట్ ల ఆయకట్టు లోని రైతుల సంక్షేమానికి కృషి చేస్తానని అయన అన్నారు. రాజంపేటలో మెడికల్ కాలేజీ తెప్పించే బాధ్యత నాది అన్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లకుండానే స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని, ఉద్యాన పంటల ఆధారిత పరిశ్రమలను తీసుకొని వస్తానని అయన అన్నారు. రాయచోటి జిల్లా కేంద్రానికి దీటుగా రాజంపేటని అభివృద్ధి పరుస్తానని రాజంపేటకు మెడికల్ కాలేజ్ తీసుకురావడం తథ్యం ఇది నా బాధ్యతఅని అయన అన్నారు. ఈ మధ్య కాలంలోనే నేను బత్యాల చెంగల్ రాయుడు మాట్లాడుకోవడం జరిగిందని ఎంపీ అభ్యర్థిగా మీకు రాజంపేట నియోజకవర్గంలో, కోడూరు నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీ తెప్పించే బాధ్యత నాది అని బత్యాల చెప్పడం జరిగిందన్నారు. బత్యాల చెంగల్ రా, అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు జగన్మోహన్ రాజు ని కలిసి కలసికట్టుగా రాజంపేట నియోజకవర్గంలో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. పార్లమెంటు స్థానం బిజెపికి కేటాయించడంతో చంద్రబాబు నాయుడు నన్ను రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందన్నారు. రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం కుటుంబ సభ్యులు, ప్రజలు నన్ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాజంపేట మున్సిపాలిటీలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేగా వచ్చిన వెంటనే అన్ని సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాజంపేట నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం లోని 6 మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా నడివీధి గంగ జాతర



ఒంటిమిట్ట ఏప్రిల్ 04 తరణం విలేఖరి మండల కేంద్రమైన ఒంటిమిట్ట లో గురువారం నడి వీధి గంగ జాతర వైభవంగా నిర్వాహకులు నిర్వహించారు. ఆలయ పరిసరాలలో, ఒంటిమిట్ట గ్రామములోని పురవీధులను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. బుధవారం రాత్రి అమ్మవారి ఆలయం వద్ద ఆర్కెస్ట్రా నిర్వహించారు. అమ్మవారిని కంసాలి వాళ్లు తయారు చేశారు. అమ్మవారు గురువారం తెల్లవారుజామున భక్తుల కోలా హరాల మధ్య ఆలయం వద్దకు విచ్చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి భాజా భజంత్రీలు మోగిస్తూ, భారీ సంఖ్యలో బాణా సంచా పేలుస్తూ గంగమ్మ అమ్మవారి కి స్వాగతం పలికారు. అమ్మా గంగమ్మ తల్లి చల్లగా చూడమ్మా, ప్రజల కష్టాలను తీర్చమ్మా, అంటు వ్యాధులు రాకుండా జనాలను కాపాడమ్మా అంటూ వేడుకుంటూ తమ మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారికి తెల్లవారుజామున నిర్వహించిన గ్రామోత్సవం కార్యక్రమంలో జంతు బలి నిర్వహించారు. భక్తులు అమ్మవారికి కాయ కర్పూరాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంధువులు, చుట్టాలతో ఒంటిమిట్ట గ్రామంలోని ప్రతి ఇల్లు సందడిగా మారినది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్య నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం రాత్రి అమ్మవారిని ఆసాది వాళ్ల తమ శ్లోకాలతో సాగనంపారు.

05.04_Thur-Tharanam 1-8.qxd 4/4/2024 8:31 PM Page 4



# వైయస్ షర్మిలరెడ్డి బద్వేలునియోజకవర్గంబస్సు యాత్ర



కడప ఏప్రిల్ 3 (తరణం విలేకరి)రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి ఈనెల 5, 6 తేదీల్లో బద్వేలు నియోజకవర్గం లో బస్సు యాత్ర చేస్తున్నారు ఐదో తేదీ అవధూత కాశి నాయన పోరుమామిళ్ల కలసపాడు బి కోడూరు గోపవరం మండలంలో ఆమె బస్సు యాత్ర చేపడుతున్నారు ఆరో తేదీ బద్వేలు అట్లూరు మండలంలో బస్సుయాత్ర ఉంటుందని బద్వేలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# శక్తి వనరులను పొదుపుగా వాడడం ప్రతి ఒక్కరి బాధ్యత.

### ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి.




రాయచోటి ఏప్రిల్.04 తరణం ప్రతినిధి శక్తి వనరులను దుర్వినియోగం చేయకుండా పొదుపుగా వాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఉదయం పాఠశాలలో ఎనర్జీ క్లబ్ ఆధ్వర్యంలో శక్తి వనరుల సద్వినియోగంపై విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి శక్తివనరులను పొదుపుగా వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ ఆదా కోసం ప్రతి ఒక్కరు ఐదు నక్షత్రాల విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలన్నారు. పాఠశాలలో, ఇంట్లో అవసరం లేనప్పుడు బల్బులను, ఫ్యాన్లను ఆపివేయడం ద్వారా ప్రతినెల కొన్ని యూనిట్ల విద్యుత్తును పొదుపు చేయవచ్చు అన్నారు. అనంతరం శక్తి వనరుల పరిరక్షణ – విద్యార్థుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో, విద్యుత్ పొదుపుపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తర్వాత విద్యుత్ పొదుపుని తెలిపే అవగాహనా పోస్టర్లను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు నబి రసూల్, ఉమాదేవి, విజయ సారధి రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి లో రాణించాలి.

### నాయుడు హొటల్ ప్రారంబిస్తూ ఉమ్మడి పార్టీల టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా.





మదనపల్లె ఏప్రిల్ 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : యువత విభిన్న రంగాలను ఎంచుకొని,స్వయం ఉపాధి లో అద్భుత ప్రగతి సాధించాలని మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా కితాబునిచ్చారు. గురువారం మదనపల్లె పట్టణం, కదిరి రోడ్డు, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం ఎదురుగా మనోహర్ నాయుడు కుటుంబ సభ్యులచే నూతనంగా నిర్మించిన నాయుడు హొటల్ ప్రారంభోత్సవానికి షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, యువత వ్యాపార రంగంలో ఆసక్తి చూపడం శుభపరిణామ మన్నారు. మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో అందుబాటులో కి వచ్చిన నాయుడు హొటల్ చాలా బాగుందని ప్రశంసించారు. రుచికి, శుచికి అధిక ప్రాధాన్యతనిచ్చి భోజన ప్రియుల ఆదరాభిమానాలు చూరగొనాలని, హొటల్ దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం మనోహర్ నాయుడు మాట్లాడుతూ మదనపల్లి పట్టణ ప్రజలు, భోజన ప్రియుల అభిరుచులకు అనుగుణంగా తమ హొటల్ పసందైన వంటకాలతో సిద్ధమవుతుందన్నారు. శాఖాహారం, మాంసాహారాలలో విభిన్న రుచులు అందజేయడం, రుచికి, శుచికి అధిక ప్రాధాన్యతనివ్వడం తమ ప్రత్యేకత అన్నారు. తమ ఆహ్వానం మేరకు హొటల్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన షాజహాన్ బాషా, టిడిపి నాయకులు ఇతర ప్రముఖులు, కష్టమర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహన్ నాయుడు కుటుంబ సభ్యులు మరియు మిత్రబృందం పాల్గొన్నారు.

# నేడే మదనపల్లి లో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఇంచార్జ్ అరుణ్ సింగ్ పర్యటన.

### బిజెపి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మరియు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చంద్రమౌళి.



మదనపల్లి ఏప్రిల్ 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :నేడు మదనపల్లె కి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఇంచార్జ్ అరుణ్ సింగ్ రానున్నారని బిజెపి రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు మరియు రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చంద్రమౌళి తెలిపారు. గురువారం స్థానిక సొసైటీ కాలనీ నందుగల బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికల సమరోత్సాహం కొనసాగుతున్న వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి మిత్ర పక్షాలతో కలిసి కూటమిలో భాగంగా ఆరు పార్లమెంటు నియోజక వర్గాల్లో మరియు పది శాసనసభ స్థానాలకు ఎన్నికల లో పోటీ చేస్తోందని ప్రకటించారు. ఈ పరిస్థితుల్లో ఎన్నికల ఇంచార్జ్ మరియు సహ యించార్జ్ రాజంపేట పార్లమెంట్ స్థానం లో దీటుగా ఎన్నికలను ఎదుర్కోటానికి చేపట్టాల్సిన వ్యూహాలపై సమీక్ష నిర్వహించనున్నారని పేర్కొన్నారు. అలాగే కూటమి లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థులతో ను సమావేశం కానున్నారని చెప్పారు. అదే విదంగా కార్యకర్తలతో కలసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల పై చర్చించి దిశా నిర్దేశం చేస్తారని స్పష్టం చేశారు. అలాగే 6 వ తేది పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బిజెపి కార్యాలయంలో జెండాను ఎదురు వేయడం కార్యాలయాన్ని సందర్శిస్తారని అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీ జరుగు తుందన్నారు. స్థానిక బై పాస్ రోడ్డు లోని రామ తులసి కళ్యాణ మండపం లో విస్తృతస్థాయి సమావేశం మరియు మిత్రపక్షల అభ్యర్థులు తో కలుస్తారని తెలిపారు. ఈ సమావేశానికి రాజంపేట పార్లమెంట్ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మధుకర్ జి, రాష్ట్ర పతాధికారులు పాల్గొన నున్నారని, అలాగే త్వరలో జరిగే ఎన్నికల్లో బిజెపి తన ఉనికిని కాపాడుకోవడంలో మిత్రపక్షాలతో కలిసి కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెడుతున్నట్లు చెప్పారు. ఎన్నికలకు కేవలం 32 రోజులు మాత్రమే ఉండటంవల్ల అనుసరించాల్సిన కార్యక్రమాలను పర్యటించే జాతీయ నాయకులు తో పాటు పార్లమెంట్ లో ప్రత్యేక మేనిఫెస్టో, ప్రభుత్వ విధానాలపై చార్ట్ షీట్ విడుదల తో పాటు పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసి నూతన ఉత్సాహాన్ని నింపడం జరుగు తుందన్నారు. అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ పరిధిలో 55 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కమిటీలో ఎవరెవరి బాధ్యతలు ఏ విధంగా నిర్వర్తించాలో దిశా నిర్దేశం చేయనున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి, బీజేవైఎం నాయకులు బండి ఆనంద్,అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు పిల్ల స్వామి నాయక్, టీఎం రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు జెకె వర్మ లు పాల్గొన్నారు.

# అధికమవుతున్న ఎండ తీవ్రత

### వాతావరణ శాఖ తాజా హెచ్చరిక





అమరావతి, ఏప్రిల్ 04(తరణం బ్యూరో) వేసవి తీవ్రత పెరిగింది. బయటకు వెళ్తే మాడు పగులుతోంది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాల్పులు క్రమేణా పెరుగుతున్నాయి. బయటకు రావాలంటే భయపడిపోతున్నారు జనం. తెలుగు రాష్ట్రాల్లో అధిక టెంపరేచర్లు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్తు వినియోగం కూడా ఎక్కువయింది. ఈ సమయంలోనే వాతావరణ శాఖ తాజాగా అలర్ట్స్ జారీ చేసింది. అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వేసవి ప్రభావంతో ఏపీ వ్యాప్తంగా ఎండ తీవ్రత తో పాటు వడగాల్పులు మరింత పెరుగుతాయని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో 40 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంటుంది అని పేర్కొంది. గురువారం 130 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉండగా, మన్యం జిల్లా కొమరాడలో తీవ్ర వడగాల్పులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం 253 మండలాల్లో వడగాల్పులు, 5 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీస్తాయని పేర్కొంది. వివిధ జిల్లాల్లోని 59 మండలాల్లో వడగాల్పులు వీచగా, కడప జిల్లా వీరపునాయుని మండలంలో తీవ్రవడగాల్పులు వీచాయి. దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు నలభై డిగ్రీలు దాటేశాయి. దీంతో పాటు వడగాలులు వీస్తున్నాయి. అటు తెలంగాణాలోనూ రికార్డు ఉష్ణోగ్రతలునమోదవుతున్నాయి. రాష్ట్రంలో ఈ వేసవిలో తొలిసారిగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత బుధవారంనమోదైంది. ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇలాంటి పరిస్థితులు జూన్ చివరి వరకు కొనసాగనున్న నేపథ్యంలో ఈ వేసవిలో ఎండలు ఎకువగానే ఉంటాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేసింది. ఈ ఎండల్లో సొంత వాహనాల్లో ప్రయాణం మానుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ప్రమాదానికి గురయ్యే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు ఇంటి నుంచి బయటకు రాకపోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారుసాయంత్రం ఐదున్నర గంటల వరకూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ చల్లటి సమాచారం ఇచ్చింది. త్వరలో వర్ష సూచన ఉన్నదని, కాస్త ఉష్ణతాపం నుంచి ఉపశమనం దొరుకుతుందని తెలిపింది. రాష్ట్రంలో ఆరో తేదీ వరకు వాతావర ణం పొడిగా ఉంటుందని, 7, 8 తేదీల్లో పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వాతావరణశాఖ అంచనా వేసింది. ఉరుములు మెరువులతో కూడిన తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తాజా బులెటిన్ లో వెల్లడించింది.

# తలపుల పి.హెచ్.సి ని తనిఖీ చేసిన డి.పి.ఎమ్.ఓ డాక్టర్ రియాజ్బేగ్






రాయచోటి ఏప్రిల్04 తరణం ప్రతినిధి తలపుల పి.హెచ్.సి ని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి ( డి.పి.ఎమ్.ఓ) డాక్టర్ రియాజ్బేగ్ ,డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీ లో భాగంగా ఆస్పత్రి దస్త్రాన్ని పరిశీలించారు. ఫార్మసీ స్టోర్ లోని బిన్ కార్డ్స్ వెరిఫై చేశారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ నిధులు ప్రోటోకాల్ ప్రకారం ప్రతీ నెలా సమావేశాలు నిర్వహించి నిధులు ఖర్చు చేయాలని అదే సమయంలో ఎస్.ఓ.ఈ లు జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో పనిచేసే సి.హెచ్.ఓ లు ప్రతీ రోజు ఓ.పి సేవలు డ్రగ్స్ స్టేటస్ యాప్ లో అప్డేట్ చేయాలని బుధవారం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించి ఫలితాలు యాప్ లో నమోదు చేసి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు,వడగాలులు ఎక్కువగా ఉన్నందున సచివాలయంలో పనిచేసే ఏ. ఎన్. ఎమ్ లు,ఆరోగ్య మందిర్ లో పనిచేసే సి.హెచ్.ఓ లో బృంద సమావేశాలు నిర్వహించి వడదెబ్బ కు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్నిఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లలో ప్రోటోకాల్ ప్రకారం ఉండవలసిన మందులు ఉండేలా చూసుకోవాలి మరియు ప్రజలకు చేయాల్సిన పరీక్షలు అన్నియు అందేలా చూడాలని కోరారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లకు కేటాయించిన జన ఆరోగ్య సమితి నిధులు మార్గదర్శకాల ప్రకారం సి.హెచ్.ఓ లు సమావేశాలు నిర్వహించి నిధులు ఖర్చు చేసుకోవాలని ఆదేశించారు. డి.ఎన్. ఎమ్.ఓ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఏ. ఎన్. ఎమ్ లు సి.హెచ్.ఓ లు గృహదర్శనాలకు వెళ్ళినపుడు కొత్తగా లెప్రసి అనుమానం గల కేసులను గుర్తించి తమ దృష్టికి తీసుకుని రావాలని అన్నారు

# నారా భువనేశ్వరిని కలిసిన టి.ఎన్.ఎస్.ఎఫ్ నేతలు



కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -04-(తరణం విలేఖరి)-నిజంగెలవాలి కార్యక్రమంలో భాగంగా గురువారం కడపకు విచ్చేసిన నారా భువనేశ్వరిని టిఎన్ఎస్ఎఫ్ జిల్లాఅధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాసాపేట శివ, ఎటూరి లోకేష్, విశ్వనాథ్, అక్షయ్ కుమార్ రెడ్డి, శీనులు కలిశారు. తెలుగుదేశంపార్టీ జిల్లారథసారధి రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి నాయకత్వన కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవిరెడ్డితోపాటు జిల్లాలో ఏడుఅసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి జెండా ఎగురవేయడంలో యువత, విద్యార్థులు కీలకంగా పనిచేసేటందుకు సంసిద్ధంగా ఉన్నామన్నారు. చైతన్యవంతమైన యువత, విద్యార్థులు మాకు విజనరీలీడర్ కావాలి, ప్రిజనరీ లీడర్ వద్దు మై ఫస్ట్ ఓట్ ఫర్ సి.బి.ఎన్ అని ముక్తకంఠంతో నినదిస్తున్నారని తెలిపారు. రాష్ట్రానికి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవడమే టీఎన్ఎస్ఎఫ్ లక్ష్యమని వారు ఆమెకు తెలిపారు.

05.04_Thur-Tharanam 1-8.qxd 4/4/2024 8:31 PM Page 5



# ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ లో గల ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు హాజరు అయినారు. ఈ ఇఫ్తార్ విందు సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ శాఖల ప్రధాన సలహాదారులు ముహమ్మద్ అలీ షబ్బీర్, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్‌రెడ్డి, ఎంబీసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ ఫాహీం, తెలంగాణ కాంగ్రెస్ ఐటి చైర్మన్ మన్నే సతీష్ హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం ఖర్జూరా పండ్లను తినిపించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. అనంతరం నేతలంతా కలిసి సహపంక్తిలో వారితో కలిసి భోజనం స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధులు మాట్లాడుతూ..40 రోజుల పాటు అతి పవిత్రమైన ఉపవాస దీక్షలతో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకోడం అభినందనీయం అని అన్నారు. ఇఫ్తార్ విందుల ఏర్పాటు వల్ల మత సామరస్యం పెంపొందడంతో పాటు దైవ చింతన, ప్రార్ధనల పట్ల ఆసక్తి కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నేడు మత సామరస్యానికి, గంగా జమున తహజీబ్‌కు వేదికగా నిలిచిందని తెలిపారు. సర్వ మతాల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తోందని, ముస్లిం మైనారిటీల అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు పరుస్తున్నట్లు చెప్పారు. లౌకికవాదాన్ని కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ,,కాటా శ్రీనివాస్ గౌడ్ ఇంటికి మంత్రి కొండా సురేఖ

## గతాన్ని మార్చి నీలం మధు గెలుపునకు పనిచేయాలని సూచన
## అధిష్టానం ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ..కాట శ్రీనివాస్ గౌడ్



పఠాన్ చేరు, ఏప్రిల్ 04 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం గతంలో జరిగిన పొరపాట్లను మనసులో పెట్టకుండా పాత విషయాలని పక్కనపెట్టి మెదక్ పార్ల మెంటులో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పఠాన్ చేరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ కు మంత్రి కొండా సురేఖ సూచించారు. పఠాన్ చేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ నివాసానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ తో సమావేశమై వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నీలం మధు గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. పఠాన్ చేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ ఆదేశా లకు అనుగుణంగా మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కలిసి పఠాన్ చేరు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీని కట్టబెడతా మని హామీ ఇచ్చారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి నీలం మధుకు వీర తిలకం దిద్ది ఎన్నికల్లో సహకరిస్తామని స్పష్టం చేశారు. నీలం మధు మాట్లాడుతూ.. తనకు మద్దతిచ్చి మాట్లాడుతు..మంత్రి కొండా సురేఖ గెలుపు కోసం కృషి చేస్తానని మాట ఇచ్చిన కాటాకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ లో సైతం తమ మధ్య అన్నదమ్ముల బంధం కొనసాగుతోందని పార్టీ గెలుపు కోసం రామలక్ష్మణుల వలె కష్టపడి పని చేస్తామని స్పష్టం చేశారు. కాటాతో పాటు మెదక్ పార్లమెంట్ పరిధిలోని మిగిలిన నియోజకవర్గ ఇన్చార్జీలు ముఖ్య నాయకులతో కలిసి పనిచేసి మెదక్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్ ప్రెస్ కార్ వాష్, షైన్అప్ స్క్వాడ్ కార్ డిటైలింగ్ స్టూడియోను ప్రారంభించినగచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గోపనపల్లి తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్ ప్రెస్ కార్ వాష్, షైన్అప్ స్క్వాడ్ కార్ డిటైలింగ్ స్టూడియోను గురువారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ..ఎక్స్ ప్రెస్ కార్ వాష్, షైన్అప్ స్క్వాడ్ కార్ డిటైలింగ్ స్టూడియోను ఏర్పాటు చేయడంతో స్థానికులకు అందుబాటులోకి రావడం జరిగిందన్నారు. మార్కెట్ లో ఉన్న పోటీని తట్టుకుని మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించి, వారి మన్ననలు పొందాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. సొంతంగా వ్యాపారం చేయడం కాకుండా పది మందికి ఉపాధి కల్పించడం మంచి పరిణామం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో, యువత స్వయం ఉపాధి పొందే మార్గం వైపు రావడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, స్థానిక నేతలు సుబ్బారావు, నర్సింగ్ నాయక్, శేఖర్, మన్నే రమేష్, ప్రకాష్, రంగస్వామి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రం ఆవిష్కరణలో పాల్గొన్న బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల రత్నదీప్ సూపర్ మార్కెట్ ఎదురుగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు ఏప్రిల్ 7, 2024 ఉదయం 9:30 గంటలకు ప్రారంభమగును. ఈ వివాహ మహోత్సవ వేడుకకు ఆహ్వానించువారు. వి పూజిత జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్పొరేటర్ లు హఫీజ్ పేట, మాదాపూర్, టెంపుల్ చైర్మన్ శ్రీకృష్ణ యూత్ ఫౌండర్. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో భక్తులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ పూజ కార్యక్రమంలో పాల్గొని ఆ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని, ఆశీస్సులు గైకొని ప్రసాదా తీర్థములు తీసుకోనగలరని భక్తులని కోరారు. ఈ కార్యక్రమంలో గిరి, బిల్డర్ కృష్ణారావు యాదవ్, సాయి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అస్వస్థతకు లోనైన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశం



నిర్మల్ ఏప్రిల్ 4(తరణం బ్యూరో)ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వైద్యాధికారులను ఆదేశించారు.ఫుడ్ పాయిజన్ తో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సాపూర్ (జి) కేజీబీవీ విద్యార్థులను గురువారం ఆయన పరిశీలించి వైద్యులకు, అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురైన 26 మంది విద్యార్థులకు అత్యవసర వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించడం జరిగిందని, తల్లిదండ్రులెవరు ఆందోళన చెందవద్దని అన్నారు. ఘటనకు సంబంధించి పూర్తి విచారణ జరిపిస్తామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, వైద్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను బాధిత కుటుంబానికి అందజేసిన..జగేశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్, రాజీవ్ గృహకల్ప నివాసితులు సిహెచ్ ఆంజనేయులు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ని సంప్రదించగా సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయించి (సీఎం ఆర్ ఎఫ్-ఎల్ ఓ సి) ద్వారా మంజూరైన ఒక లక్ష ముప్పై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితుడికి అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ రావు నూతన గృహప్రవేశంలో పాల్గొన్నకార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 04 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల గోపనపల్లి కి చెందిన సీనియర్ నాయకులు నర్సింగ్ రావు నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా నర్సింగ్ రావు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని కొద్దిసేపు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, స్థానిక నేతలు పోచయ్య, నర్సింగ్ రావు, నర్సింగ్ నాయక్, శేఖర్ ,మన్నే రమేష్, ప్రకాష్, రంగస్వామి, వెంకటేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు



ఖానాపూర్ ఏప్రిల్ 4(తరణం.బ్యూరో)ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మాలమహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు ఈ సందర్భంగా ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి రాజన్న అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాసమళ్ళఅశోక్ నేత శ్యామ్ తిరుమలేష్ మద్దెల రాజేష్ శేఖర్ నాగరాజు వెంకటేష్ నబిఖాన్ తదితరులు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు

# పురపాలక సంఘ చలివేంద్రం ఏర్పాటు




ఖానాపూర్ ఏప్రిల్ 4(తరణం బ్యూరో)ఖానాపూర్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయ తరపున గురువారము రెండు చలివేంద్రాలను ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఎండాకాలంను దృష్టిలో ఉంచుకుని ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో ప్రజలకు దాహార్తిని తీర్చడానికి అందుబాటులో త్రాగునీటి చలివేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్స్ నాయకులు నాయిని సంతోష్ పరిమి సురేష్ షబ్బీర్ పాషా మండల అధ్యక్షులు దొనికేనీ దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు తోట సత్యం, కంఠం రవి, కడార్ల గంగా నరసయ్య, జహీర్ ఖాన్, మడిగేల గంగాధర్, సలీం ఖాన్, షౌకత్ పాషా, రాజేందర్,శనిగరపు కమలాకర్, రమేష్, శ్రీనివాస్,జహీర్,తదితరులు పాల్గొన్నారు

05.04_Thur-Tharanam 1-8.qxd 4/4/2024 8:31 PM Page 6



## నిబంధనలు పాటించని రైస్ పిల్లపై రైస్ మిల్లులపై ఉక్కు పాదం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాని



నిర్మల్ ఏప్రిల్ 4(తరణం బ్యూరో) ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.గురువారం సోన్ మండలం గంజాల్ లోని రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. మిల్లింగ్ ప్రక్రియను, ధాన్యం నిల్వలు, శుభ్రతను పరిశీలించారు. మిల్లు కెపాసిటీ, లేబర్, రోజువారీ మిల్లింగ్ వంటి అంశాలను అధికారులను అడిగితెలుసుకున్నారు. రైస్ మిల్లర్లు నిబంధనలను తప్పనిసరి పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. మిల్లు లలో శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి మిల్లును తనిఖీలు నిర్వహించి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తున్న మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎస్ఓ నందిత, అధికారులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ తోనే ఉజ్వల భవిష్యత్

### -ఎస్ ఐ వెంకట ప్రసాద్




గాలివీడు ఏప్రిల్ 04 ( తరణం విలేకరి)క్రమశిక్షణ తోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని గాలి వీడు ఎస్ ఐ వెంకట ప్రసాద్ అన్నారు,గురువారం స్థానిక గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో యు కే జి నుండి ఒకటవ తరగతికి వెళ్లే విద్యార్థులకు,5 వ తరగతి నుండి 6 వతరగతి కి ప్రమోట్ అయ్యే విద్యార్థులకు కాన్విగేషన్ సర్టిఫికేట్ ల ప్రదానోత్సవం కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేటి బాలలే రేపటి పౌరులు అని, చిన్నప్పటి నుంచి విద్యార్థులు బాగా కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్ వుంటుందని ఉన్నత చదువులు పూర్తయ్యాక ఉన్నత స్థానాల్లో వుండి అటు తల్లిదండ్రులకు, గురువులకు ఇటు పాఠశాలకు మంచి పేరు తెచ్చినట్లు వుంటుందని అన్నారు.అనంతరం పాఠశాల యాజమాన్యం షింటో ఇమ్మాన్యుల్, సైజు థామస్ లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లిక్షన్,కో ఆర్డినేటర్ రేవతి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నిండు మనస్సుతో దీవించి హరి పెండ్లికి మంగళసూత్రం అందించిన టీడీపీ నాయకులు



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 04(తరణం విలేఖరి) :మండల కేంద్రంలోని నరసన్న పల్లె దళితవాడకు చెందిన తెదేపా నాయకులు బాలగాని నారాయణ, నాగిపోగు గంగయ్య లు ఇరువురు అదే గ్రామానికి చెందిన సోమిరెడ్డి పల్లె హరికి జరుగుతున్న పెండ్లి సందర్భంగా వారు నిండు మనస్సుతో పెండ్లికి కావలసిన మంగళసూత్రంతో పాటు కొత్త బట్టలు హరికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహము స్వర్గంలో దేవుడు సంకల్పించిన పవిత్రమైన కార్యమని ఎనక, ముందు ఎవరులేని కుటుంబాన్ని తన వంతుగా చిన్న సహాయము చేయదలచానని అన్నారు. వారి వివాహ జీవితము నిండు నూరేళ్లు నూతన వధూవరులు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. ఈ సహాయముపై స్పందించిన పెళ్లి కుమారుడు తోపాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు దాతలను అభినందించడం జరిగింది.

## ప్రజలు ఆహ్వానించే తీరు.. అమోఘం..

### మూలాపేట ప్రాంతాల్లో పర్యటిస్తుంటే చాలా సంతోషంగా ఉంది.. మనం చేసిన అభివృద్ధే శాశ్వతంగా నిలిచిపోయింది.. మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి నారాయణ..





నెల్లూరు ఏప్రిల్ 4(తరణం బ్యూరో )ప్రజలు ఆహ్వానించే తీరు అమోఘమని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. గురువారం ఆయన 40,39 డివిజన్లలోని మూలాపేట తదిరత ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ నాయకులు , కార్యకర్తలు, ప్రజలు నారాయణకు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లిన నారాయణ.. ప్రజల సమస్యలను సావధానంగా విన్నారు. మనం ప్రభుత్వం వచ్చాక ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడారు. మూలాపేట దేవాలయం, తదితర ప్రాంతాల్లో పర్యటించినప్పుడు.. దేవాలయాల అభివృద్ధికి మనం చేసిన పనులు శాశ్వతంగా నిలిచిపోయాయన్నారు. మనం చేసిన పనులే ఇప్పటికీ ప్రజలకు గుర్తున్నాయన్నారు. నేను మంత్రి ఉన్నప్పుడు ఇక్కడి ప్రజలు ఓసారి మా ప్రాంతానికి రండి సార్ అన్నారు. సరే అని ఈ అక్కడికి వెళితే దోమలు, దుర్గంధమైన వాసన వెదజల్లుతుంది. ఈ వాసన భరించలేకపోతున్నామని చెప్పారన్నారు. అక్కడిక్కడే అధికారులను పిలిపించి కోనేరు అభివృద్ధి పనులను సర్వాంగ సుందరంగా చేయిచామన్నారు. ఈ రోజు అది బ్రహ్మాండంగా ఉందన్నారు. ప్రజలకు సేవ చేస్తే మరచిపోరు అనేదానికి ఒక నిదర్శమన్నారు. ఈ పరిసరాల్లో చూస్తే అప్పటి రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని.. మన ప్రభుత్వంలో రోడ్ల ఎంతో చక్కగా నిర్మించామన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మొత్తం పూర్తయిపోయింది. ఒక్క కనెక్షన్లు ఇచ్చి ఉంటే ఎంతో బాగుండేదన్నారు. మళ్లీ రోడ్లు పగులగొడతారనే వదంతాలను ప్రజలు నమ్మొద్దన్నారు. రోడ్లు ఎక్కడా పగులగొట్టేది లేదన్నారు. పింఛన్ల విషయంపై అబద్దపు ప్రచారాలు నమ్మొద్దన్నారు. 2024లో అత్యధిక స్థానాల్లో టీడీపీ విజయ ఢంకా మోగించనుందన్నారు. ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సైకిల్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరామన్నారు.

## ఒక్క ఛాన్స్ ఇచ్చి తప్పు చేశాం...ఈ సారి పొరపాటు చేయం..

### సైకిల్ గుర్తుకే ఓటేస్తాం..మా సార్‌నే గెలిపించుకుంటాం.. మాజీ మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి



నెల్లూరు ఏప్రిల్ 4(తరణం బ్యూరో )నెల్లూరు నగరం 52 డివిజన్ లోని యాదవ వీధి, రంగనాయకులపేట ఆలయం, తదితర ప్రాంతాల్లో... బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి పాల్గొన్నారు. ముందుగా ఆమెకి రెండు డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాదేవి డివిజన్లలోని ప్రతీ ఇంటింటికెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ కరపత్రాలు అందచేస్తూ... 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధిని ప్రజలకి వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకి ఓటేసి... ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంంతరం రమాదేవి మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధిని, 2019 నుంచి 2014 వరకు వైసీపీ చేసిన అభివృద్ధిని ఆ రెండు వ్యత్యాసాలను ప్రజలు గమనించారన్నారు. మా బతుకులు మారుతాయ్...మా నెల్లూరు అభివృద్ధి జరుగుతుందని...ఒక్క ఛాన్స్ ఇచ్చాం... కానీ... మా బతుకులు మారలేదు...నగరం అభివృద్ధి జరగలేదన్నది మా కళ్లకు కనిపిస్తోంది అమ్మ...ఈ సారి ఆ తప్పు చేయం...ఖచ్చితంగా సైకిల్ గుర్తుకే ఓటేస్తాం...మా నారాయణ సార్ నే గెలిపించుకుంటామని ప్రజలే మాకు కొండంత ధైర్యాన్ని ఇస్తుండడం నిజంగా చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం మారితే పథకాలేమైనా ఎత్తేస్తారామోనన్న భయం, అపోహలు ఉన్నాయని ఓ మహిళ నా దృష్టికి తీసుకువచ్చిందన్నారు. ఏ పథకాలు మారవని...ఉన్న పథకాలతోపాటు...ఇంకా బెటర్ గా ప్రజలకి ఉపయోగపడే విధంగా మరిన్ని కొత్త పథకాలు తీసుకువచ్చేందుకు నారాయణ ప్రణాళికలు చేస్తున్నారని రమాదేవి ప్రజలకి వివరించారు. ప్రజలందరూ ఎంపీగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యేగా నారాయణలను గెలిపిస్తే.. కేంద్రం, రాష్ట్రం నుంచి అనేక నిధులు తీసుకువచ్చి... అనేక సంక్షేమ పథకాలతోపాటు.. నెల్లూరు నగరాన్ని నెం. 1 స్మార్ట్ గా తీర్చిదిద్దుతారని ప్రజలకి ఆమె హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటుచేయాలి

### -ఆర్ సి పి మడగలం ప్రసాద్.

కడప, చిన్న చౌక్, ఏప్రిల్-04-(తరణం విలేఖరి)-మండుతున్న ఎండలకు నగరంలోని కూడళ్లలో సంబంధిత అధికారులు చలివేంద్రాలను ఏర్పాటుచేసి అందులో నీళ్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ మొదలైనవి ఏర్పాటుచేసి ప్రజలను వడదెబ్బ, వడగాల్పులనుండి రక్షించాలని రాయలసీమ కమ్యూనిస్టుపార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు మడగలం ప్రసాద్ కోరారు.

గురువారం ఆర్ సి పి కార్యాలయంనందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కడపనగరం అగ్నిగుండంలా మండుతుందని, నగరంలో ఎక్కడ నిలిచే నీడలేదని రోడ్లకిరువైపులా చెట్లనుపెంచి చల్లనివాతావరణాన్ని కల్పించాల్సిన పాలక అధికారులు దానిపైన దృష్టి పెట్టలేదని, సుందరీ కరణ పేరుతో, జగన్ పర్యటనలతో ఉన్నచెట్లను నరికివేశారని ఆయన ఆరోపించారు. జిల్లాకేంద్రమైన కడపనగరంలోఉన్న 200 సంవత్సరాల పైబడిన చెట్లన్నవి లేకుండా చేశారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఇది ఇలానే కొనసాగితే భవిష్యత్తులో ప్రజల మనుగడే ఉండదని, అధిక వేడివల్ల వృద్ధులతోపాటు యువకులుకూడా అనారోగ్యబారిన పడాల్సి వస్తుందని ప్రజలెవరూ అనవసర పనులపై బయటికి రావద్దని, అనివార్య పరిస్థితులలో రావాల్సివస్తే గొడుగు, టోపీ, రుమాలు, నీళ్ల సీసా మొదలైనవి వెంటతెచ్చుకోవాలని ఇంటిలో ఉన్నవారుకూడా నీరు, మజ్జిగ, నిమ్మరసం తరచూ తాగుతూఉండాలని ఆయన సూచించారు.




రానున్న వర్షాకాలంలో యుద్ధ ప్రాతిపాదికన రోడ్లకు ఇరువైపులా, మధ్యలోని డివైడర్ నందు భారీచెట్లను పెంచాలని, పకృతిని, పర్యావరణాన్ని పెంచిపోషించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రసాద్ తో పాటు ఖాసీం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పురుషులకళాశాలలో 75వ కళాశాల వార్షికోత్సవాలు

కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -04-(తరణం విలేఖరి)-కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల(స్వయంప్రతిపత్తి)లో 75వ కళాశాల వార్షికోత్సవాలు, క్రీడాఉత్సవాల నిర్వహణ ఘనంగాజరిగింది. ఆడిటోరియంలో జరిగిన ఈ సమావేశానికి కళాశాల ప్రధానాచార్యులు జి.రవీంద్రనాథ్ అధ్యక్షతవహించారు. ఈ సంధర్భంగా ఆయన 75 సంవత్సరాల కళాశాల అభివృద్ధిని వివరించి, వార్షిక నివేదిక సమర్పించారు. ప్రధాన అతిథిగాహాజరైన యోగివేమన విశ్వవిద్యాలయ ప్రధానాచార్యులు రఘునాథరెడ్డి విద్యార్థులను తమ కెరీర్ పై దృష్టి నిలపాలని, ఉన్నత చదువులు చదివి, ఉత్తమపౌరులుగా ఎదగాలని కోరారు. ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(కడప, చిత్తూరు) బాబు విద్యార్థులను నూతన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని, పోటీ ప్రపంచంలో కొత్త అవకాశాలను పొందాలని తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణ సందర్భంగా జరిపిన క్రీడల, సాంస్కృతిక అంశాల పోటీల్లో గెలుపొందిన




విద్యార్థినీ, విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వచించారు. చివరగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

05.04_Thur-Tharanam 1-8.qxd 4/4/2024 8:31 PM Page 7



# సార్వత్రిక ఎన్నికలు రెండు వేలు 470 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు..

### కలెక్టర్ హరి నారాయణన్



నెల్లూరు ఏప్రిల్ 4(తరణం బ్యూరో )జిల్లాలో పోలింగ్ నిర్వహ ణకు 14వేల945పోలింగ్ సిబ్బందిని కేటాయించామని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని శంకరన్ హాల్ లో ఎన్నికల పోలింగ్ అధికారులను కేటాయించడానికి మొదటి విడత ర్యాండమై జెషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి 2వేల 470 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ నిర్వహించడానికి 14 వేల 945 మంది సిబ్బందిని కేటాయించగా వీరిలో2వేల900 మంది పోలింగ్ అధికారులు, 2వేల914 మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 9వేల131 మంది ఇతర పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించా మన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ముఖ్య ప్రణాళిక అధికారి ఎస్. రాజు, జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు జిల్లా ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలిబండ...వైఎస్ఆర్ సిపికి అండ...

### చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలో ఇంటింటా ప్రచారంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి





రాయచోటి ఏప్రిల్04 తరణం ప్రతినిధి జగన్ పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగిందని, సంక్షేమం, అభివృద్ధి పనులు జగన్ తోనే సాధ్యమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి తన ఎన్నికల ప్రచారాన్ని జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి తో కలసి ఉదయం 6 గంటలకే ప్రారంభమైంది. గ్రామంలోని పాలేటమ్మ, ఆంజనేయ స్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు అభిమానులు వెంట రాగా ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామంలోని కోళ్లవాండ్లపల్లె, నత్తివాండ్లపల్లె, మూలపల్లె, దళిత వాడ కస్పా, మురుగు వాండ్లపల్లె , దళిత వాడలలో ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. మరింత అభివృద్ధి, సంక్షేమం అందాలంటే జగన్ ను మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని, ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీకాంత్ రెడ్డి అభ్యర్థించారు.సంక్షేమ పాలనకు ప్రజల జేజేలు.ఇంటింటా శ్రీకాంత్ రెడ్డికి కర్పూర హారతులతో ప్రజల ఆశీస్సులు. అన్ని వర్గాల సంక్షేమ ధ్యేయంగా, అన్ని ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ఐదేళ్ల పాటు పాలన అందించిన జగన్ సంక్షేమ పాలనకు జనం జేజేలు పలుకుతున్నారు.

# పెన్షన్లు పంపిణీ పై క్షేత్రస్థాయిలో పరిశీలన.

### ఎంపిడిఓ భాను ప్రసాద్.



మదనపల్లి ఏప్రిల్ 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :పెన్షన్లు పంపిణీ పై క్షేత్రస్థాయిలో పరిశీలించారు మదనపల్లి ఎంపిడిఓ భాను ప్రసాద్. గురువారం మదనపల్లి మండలం కొత్తపల్లి పంచాయతీ -3 నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమం కొనసాగింది. సచివాలయం వద్ద జరుగుతున్న పెన్షన్లు పంపిణి కార్యక్రమం లో లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చేసిన ఏర్పాట్లు ను పరిశిలించారు. క్షమియానా లు ఏర్పాట్లు, తాగునీరు అందు బాటు లో ఉంచాలన్నారు. కొత్తపల్లి పంచాయతీ -3 సచివాలయం పరిధిలో 699 పెన్షన్లు కు గానూ రూపాయలు 20,58,000 మంజూరు కావడం జరిగిందని చెప్పారు. అలాగే బసిని కొండ -1 నందు పెన్షన్ పంపిణీ తనికి చేశారు. సచివాలయం వద్దకు వచ్చిన వృద్ధులకు ఇబ్బంది కలగకుండా చూసుకో వాలన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో సామాజిక పింఛన్లు పంపిణీ చేసినందుకు అన్ని ఏర్పాట్లు చేసేమన్నారు. బాధ్యతా యుతంగా సిబ్బంది పెన్షన్లు పంపిణీ ని పూర్తి చేయాలన్నారు.

# అక్కిరెడ్డిపాలెం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన టాటా ఏసీ వ్యాన్
### సంఘటన స్థలిలోనే ముగ్గురు మృతి
### మరో ఆరుగురికి తీవ్ర గాయాలు
### మృతులలంతా పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వారే!
### క్షతగాత్రులకు కేజీహెచ్ లో చికిత్స





(పెందుర్తి.ఏప్రియల్04,తరణం ప్రతినిధి)పెందుర్తి జాతీయ రహదారి అక్కిరెడ్డిపాలెం వద్ద బుధవారం అర్ధరాత్రి దాటాక ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారి రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని టాటా ఏసీ వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, ఆరుగురు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే పెందుర్తి పోలీసులు అప్రమత్తమై సంఘటన స్థలికి చేరుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు ప్రాంతానికి చెందిన 9 మంది శ్రీకాకుళం జిల్లాలో పొందూరు దగ్గర పొంగనాపల్లి గ్రామంలో వివాహానికని వెళ్లారు.పెళ్లి అయిపోయాక అర్ధరాత్రి రెండున్నర గంటల తర్వాత తిరిగి ప్రయాణమయ్యారు. దీంట్లో భాగంగా ఆనందపురం వద్ద పెందుర్తి పైనుంచి అనకాపల్లి వెళ్లే జాతీయ రహదారి నెంబర్ 16 లోకి ప్రవేశించారు.ఆ మార్గంలో వెళుతుండగా పెందుర్తి అక్కిరెడ్డిపాలెం దగ్గర రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఈ టాటా ఏసీ వాహనం బలంగా ఢీ కొట్టింది. దీంతో వాహనం నుజ్జునుజ్జయింది.వాహనం ముందు భాగంలో కూర్చున్న హనుమంతు ఆనందరావు(45), హనుమంతు శేఖర్ రావు(15), చింతాడి ఇందు(65) లు సంఘటన స్థల%శీ% వద్ద ప్రాణాలు విడిచారు.వీరితోపాటు మరో ఆరుగురు తీవ్ర గాయాల పాలై అపస్మారక స్థితిలోకి చేరుకున్నారు.క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం కేజీహెచ్ కు హుటాహుటిన పెందుర్తి పోలీసులు తరలించారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు పంపారు. కేసు నమోదు చేసి పెందుర్తి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాజ్యసభ సభ్యునిగా ప్రమాణం చేసిన మేడా రఘునాథరెడ్డి



రాజంపేట. ఏప్రిల్ .4 (తరణం ప్రతినిధి)నూతనంగా ఎన్నికైనటువంటి రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఢిల్లీలో అట్టహసంగా జరిగింది. భారత ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ దినకర్ అధ్యక్షతన గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండి రాజంపేటకు చెందిన మేడా రఘునాథ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం భారత ఉపరాష్ట్రపతి ఆయనకు అభినందనలు తెలిపారు. మేడా రఘునాథరెడ్డి తో పాటు వై.వి సుబ్బారెడ్డి మరియు ఇతర ఎన్నికైన రాజ్యసభ ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.

# గూడూరు లో 3,4,5 సచివాలయాలలో పెన్షన్ల పంపిణీని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ బృందం...

### పెన్షనర్లు ఇబ్బంది పడకుండా పంపిణీలోని లోటుపాట్లను సరిదిద్దుకోవాలి....
### టిడిపి రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్



నెల్లూరు ఏప్రిల్ 4(తరణం బ్యూరో )పించన్ దారులకు సచివాలయ సిబ్బంది నేరుగా వారి ఇళ్ళకు పించన్ మొత్తాన్ని ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని పలు సచివాలయాలను వారు సందర్శించి సిబ్బందితో మాట్లాడారు.గూడూరు పట్టణ పరిధిలోని పలు వార్డు సచివాలయాలను గురువారం టిడిపి నాయకులు సందర్శించారు.అక్కడ పించన్ దారులకు పించన్ పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం గమళ్ళపాళెంలోఏర్పాటై ఉన్న టిడిపి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. హైకోర్టు ఉత్తర్వులతోపాటు ఎన్నికలకమిషన్ ఉత్తర్వుల మేరకు సంక్షేమ పథకాల పంపిణీలో వాలంటీర్లు పాల్గొనకూడదన్నారు.సచివాలయ వ్యవస్థలోని సిబ్బంది ద్వారా పించన్ దారులకు పించను పంపిణీ చేయాల్సి ఉండగా..క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఉద్దేశపూర్వకంగా రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులను సక్రమంగా అమలు చేయడం లేదని, ఆ తప్పును టిడిపిపై వేసేందుకుపరోక్షంగా వైకాపాకు సహకరిస్తున్నారని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు ఇజ్రాయిల్ కుమార్, రహీం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి 35వ వార్డు టిడిపి నేతలు

### కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే వాసుపల్లి



(విశాఖపట్నం.ఏప్రియల్04, తరణం ప్రతినిధి)స్థానిక జీవీఎంసీ 35వ వార్డుకు చెందిన టిడిపి నేతలు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు.ఆసీల మెట్ట దక్షిణం వైసిపి కార్యాలయంలో గురువారం ఉదయం 35వ వార్డు వైసిపి అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పూర్ణ మార్కెట్ వర్తక సంఘం సభ్యులు సుమారు వందమంది పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కనక రెడ్డి తో కలిసి 35వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ఆది విష్ణు రెడ్డి, వాసర్ల సుబ్రహ్మణ్యం ఎమ్మెల్యేకు కండువా కప్పి సత్కరించారు.పూర్ణ మార్కెట్ వర్తక సభ్యులు మాట్లాడుతూ వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి,సొంత నిధులతో పేదలకు అందిస్తున్న సేవకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు.టిడిపి చంద్రబాబును నమ్ముకొని మోసపోయామన్నారు. వైసీపీలో ఉన్నప్పటికీ పార్టీ లు చూడకుండా వాసుపల్లి తమకు చేసిన మేలు కు రుణపడి ఉంటామన్నారు.తమ ఓటు ద్వారా ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్ణ మార్కెట్ వర్తక సంఘం సభ్యులు గుజ్జు శ్రీనివాస్, రెడ్డి నాయిన,సురేష్ చిన్న బాబు రమణమ్మ దేవి తదితరులు పాల్గొన్నారు.

05.04_Thur-Tharanam 1-8.qxd 4/4/2024 8:31 PM Page 8



# పింఛన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలి

### పింఛన్ల పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకూడదు
### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

అన్నమయ్య ఏప్రిల్ 4(తరుణం బ్యూరో)పింఛన్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులకు సూచించారు.గురువారం కురబలకోట మండలం, అంగళ్లు రైతు భరోసా కేంద్రంలో పంపిణీ చేసే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్అభిషిక్త్ కిషోర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ వార్డు సచివాలయాల ద్వారా మరియు సచివాలయాలకు రాలేని వారికి సచివాలయ సిబ్బంది పెన్షన్దారుల ఇంటి దగ్గరికి వెళ్లి పెన్షన్లు ఇవ్వడం జరుగుతోందన్నారు.పెన్షన్ల పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా 100% పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం పెన్షన్ల పంపిణీ 75 శాతం పూర్తయిందని 6 వ తేదీ నాటికి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పెన్సిల్దారులతో మాట్లాడి పెన్షన్లు ఎలా ఇస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు.



అనంతరం అక్కడి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్, తహసిల్దార్ లు, ఎంపీడీవో లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన నరేష్ కుమార్ రెడ్డి, శశాంక్ రెడ్డి..

మదనపల్లె ఏప్రిల్ 4, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి, ఆయన సతీమణి బి.కవిత, ఆయన కుమారుడు బి.శశాంక్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి బస్సు యాత్రలో భాగంగా తిరుపతి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం బి.నరేష్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు సీఎంతోపాటు మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మదనపల్లిలో జరిగిన మేమంతా సిద్ధం సభ దిగ్విజయం చేయడంపై సీఎం ప్రశంసించారన్నారు. తాను, తన కుమారుడు చేపట్టినటువంటి పార్టీ ప్రచార కార్యక్రమాలను ఆయనకు వివరించడం జరిగిందన్నారు. త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపునకు కృషి చేయాలని సూచించా రన్నారు. ముఖ్యమంత్రి ఎంతో చరిష్మా కలిగిన నాయకుడని, సూచనలు మేరకు పార్టీ విజయానికి, బలో పేతానికి కృషి చేస్తామన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డితో కలిసి పనిచేయడం గర్వంగా ఉందని వెల్లడించారు. ప్రజలు మరోసారి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధమయ్యారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.





# జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్

### -కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు...
### 382 ఫిర్యాదులకు 365 పరిష్కారం, రూ.1,98,37,670 ల నగదు, రూ.80,76,578 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

కడప, ఏప్రిల్ 4 (తరణం బ్యూరో ): జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 382 ఫిర్యాదులు అందగా.. 365 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 04-04-2024 (గురువారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 382 ఫిర్యాదులు అందగా.. 365 ఫిర్యాదులకు పరిష్కారం అందగా 17 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.ప్రింట్ మీడియా ద్వారా 75 ఫిర్యాదులు అందగా.. 71 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 4 ప్రోగ్రెస్ లోవున్నాయి. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 48 ఫిర్యాదులు అందగా.. 47 ఫిర్యాదులను పరిష్కరించగా 1 ప్రోగ్రెస్ లో ఉన్నాయి.డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 7 ఫిర్యాదులు అందగా.. 7 పరిష్కరించడం జరిగింది. ఎన్.జి.పి.ఎస్.(1950) ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కరించడం జరిగింది. ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 197 ఫిర్యాదులు అందగా 195 పరిష్కరించడం జరిగింది. 2 ప్రోగ్రెస్ లో ఉన్నాయి.సోసియల్ మీడియా ద్వారా 37 ఫిర్యాదులు అందగా... 27 పరిష్కరించడం జరిగింది. 10 ప్రోగ్రెస్ లో ఉన్నాయి.ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 9 ఫిర్యాదులు అందగా.. 9 ఫిర్యాదులను



పరిష్కరించడం జరిగింది. ఆఫ్ లైన్ ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 పరిష్కారమయ్యాయి.సి.విజిల్ ద్వారా మొత్తం 164 కేసులు నమోదు కాగా అందులో 83 నిజనిర్ధారణ కాగా, 81 నిరాధారమైనవిగా గుర్తించడమైనది.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (04-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.1,98,37,670 ల మేర నగదు, రూ.80,76,578 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 574 ఎఫ్.ఐ.ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది

# శ్రీనివాసులు హత్యకు కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### -ఎం ఆర్ ఓ, ఎస్ ఐ లను సస్పెండ్ చేయాలి.
### -జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి. ఎం ఓబులేసు డిమాండ్.

కడప, చిన్న చౌక్, ఏప్రిల్ -04-(తరణం విలేఖరి)-జగన్మోహన్ రెడ్డి సొంతజిల్లా, సొంతనియోజకవర్గంలో భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం, కేసులుపెట్టడం అయినావినకపోతే అత్యంత కిరాతకంగా చంపేస్తున్నారని జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డి. ఎం ఓబులేసు ఆరోపించారు. కబ్జాదారులకు, వైసీపీ దౌర్జన్యాలకు బీసీ యాదవ కులానికిచెందిన యువకుడు బలిఅయ్యాడని ఆవేదన వ్యక్తంచేశారు. అదిమూలం శ్రీనివాసులు యాదవ్ హత్యకు భూ వివాదాలే కారణమని, ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా పుల్లారెడ్డి, వారి కుటుంబసభ్యులు, అనుచరులు గతంలో అదిమూలం శ్రీనివాసులు తండ్రిపేరుతో

ఉన్నభూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నంచేస్తుంటే రెవెన్యూ మరియు పోలీస్ శాఖదృష్టికి తీసుకువెళ్ళినా ఎటువంటి ఉపయోగం లేదన్నారు. గతంలో ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు దగ్గరికివెళ్లి వారి భూమిసమస్య పరిష్కారం చేయాలనికోరగా వాళ్లుపెద్దోళ్ళు, ఎమ్మెల్యే అనుచరులు, వాళ్లతో పెట్టుకోవద్దు సర్దుకుపోవాలని చెప్పారు. పుల్లారెడ్డి భూమిలోకి దారిలేకపోయినా దౌర్జన్యంగా వెళ్తుంటే వీళ్ళు మృతుడి కుటుంబసభ్యులు దారిలేదని గతంలోచెప్తే వారిపైకి మచ్చుకత్తులు, గొడ్డళ్లు తీసుకొని చంపుతామని



బెదిరించారని తెలిపారు.ఈ విషయాన్ని పెండ్లిమర్రి పోలీస్ లకు చెప్పగా వారుపెద్దోళ్లతో మీరు సర్దుకుపోవాలి గొడవ వద్దని చెప్పారన్నారు.పెద్దోళ్ళు అంటే ఎవరు అనిబాధితులు అడిగితే ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మనుషులు వాళ్లతో పెట్టుకోవద్దు మీరు తక్కువ కులంవాళ్ళు అనిచెప్పి బాధితులను పోలీసులు బెదిరించారని తెలిపారు.మొన్న ఆదిమూలం శ్రీనివాసులు హత్యకు గురిఅయ్యాడని ఘటనాస్థలానికి వచ్చిన ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి గ్రామస్తులను, శ్రీనివాసులు కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేసి అసలైన నిందితులను కాపాడే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.ఎస్సై సునీల్ కుమార్ రెడ్డి నిందితుల సొంతఇంటిలో బాడుగలేకుండా అన్ని సౌకర్యాలు పొందుతూ కులాభిమానంతో నిందితులను తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఇటువంటి ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేసి ఉన్నత అధికారులతో న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినముగా శిక్షించాలని ఆయన కోరారు. ఈ హత్యకు మూల కారణమైన భూవివాదం పరిష్కారం చేయని రెవెన్యూఅధికారులను, పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలన్నారు.

# ఇంధన పొదుపుతో భావితరాలకు వెలుగునిద్దాం




రాజంపేట.ఏప్రిల్. 4 (తరణం ప్రతినిధి)ఇందనాన్ని పొదుపుగా వాడుదామని పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కె.భారతి పిలుపు నిచ్చారు. రాజంపేట మండలం కొత్త బోయిన పల్లె లో ఎనర్జీ క్లబ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ విద్యుత్ ను పాఠశాలలో ఇండ్లలో, గ్రామాలల్లో ఎలా పొదుపుచేయాలో వివరించడం జరిగింది.ఎన్.జి.సి ఉపాధ్యాయులుడి. శ్రీలత, శేషగిరి,రమణ నాయుడు తది తరులు అధ్వర్యంలో వహించారు.విద్యార్థులు సమీర, రేహితా, అన్నమయ్య, విద్యుత్ పొదుపు లో తమ బాధ్యతలు నెర వేర్చుతామనిహోతరపున హామీ ఇవ్వడం జరిగినది.

# జిల్లాలో నీటి సమస్య తలెత్తకూడదు

### నీటి సమస్యపై వెంటనే స్పందించాలి
### జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



అన్నమయ్య ఏప్రిల్ 4 (తరణం బ్యూరో)జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర అభిషిక్త్ కిషోర్ తంబళ్లపల్లె మండలం, వక్కావాండ్లపల్లె గ్రామాన్ని సందర్శించి నీటి సమస్యపై ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుతం వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వక్కా వాండ్లపల్లె గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి ఎస్ డి ఆర్ ఎఫ్ నిధులతో ప్రతిరోజు ఒక ట్యాంకర్ చొప్పున ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేసేందుకు వెంటనే ప్రపోజల్ పంపాలని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు సూచించారు. ఈ గ్రామంలో 33 ఇల్లు, మరియు పశువులు గొర్రెలు మేకలు ఉన్నాయని ఇక్కడ నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో ఏప్రిల్ మే జూన్ ఈ మూడు మాసాలు గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం వక్కావాండ్లపల్లెలో ఎంతమంది పెన్షన్ దారులు ఉన్నారు, పెన్షన్ ఎలా అందుతున్నాయి అని జిల్లా కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో హరిప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ రషీద్ ఖాన్, డిఈ శ్రీహరి, ఏఈ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం




రాజంపేట.ఏప్రిల్.4 (తరణం ప్రతినిధి) క్రీడలతో ఆరోగ్యము సాజీరకద్రత్వంతో పాటు మానసిక వికాసం లభిస్తుందని అన్నమాచార్య కళాశాల వైస్ చైర్మన్ చొప్ప యల్లారెడ్డి పేర్కొన్నారు. బోయినపల్లి లోని అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్-2024 తేదా పోటీలు ముగింపు ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కళాశాల వైస్ చైర్మన్ ఎల్లారెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలతలు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు ఏదో ఒక రకమైన క్రీడలలో పాల్గొనాలని, అది శరీరానికి మంచి వ్యాయామాన్ని ఇవ్వడంతో పాటు విద్య, ఉపాధి రంగాలలో కూడా అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ ను ఘనంగా నిర్వహించిన మధును ప్రత్యేకంగా అభినందించారు. ముందు కూడా స్పోర్ట్స్ మీట్ ను తమ కళాశాలలో ప్రతి ఏటా నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చొప్ప గంగిరెడ్డి, చైర్మన్ రామచంద్ర రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ బి.నాగమణి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.